క్లుప్తంగా...

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బండ్లగూడ: హిమాయత్‌సాగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ పి.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. సాయిరామ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు సాయిరామ్‌నగర్ కాలనీ, సాయి హర్ష కాలనీ, ప్రగతి హోమ్స్, విజేత సూపర్‌మార్కెట్. మాధవినగర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కపిలానగర్, కేంద్రీయ విహార్, ఎస్సీ బస్తీ, హైదర్షాకోట్ గ్రామం, మాధవినగర్, శ్రీరామ్‌నగర్, హిమగిరి కాలనీ, శాంతినగర్, లక్ష్మినగర్ కాలనీ, వెస్టెండ్ కాలనీ, హైదర్షాకోట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

రాజేంద్రనగర్: కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌పీఏ ఫీడర్లలో మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని సంబంధిత అధికారి పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు.. ఎన్‌పీఏ ఫీడర్ పరిధిలో శాస్త్రీపురం, కింగ్స్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ. శాస్త్రిపురం ఫీడర్ పరిధిలో రిజ్వాన్ కాలనీ, నూర్ కాలనీ, కింగ్స్ కాలనీ. కింగ్స్ కాలనీ ఫీడర్ పరిధిలో శాస్త్రీపురం, ఒవైసీ/డైమండ్ హిల్స్, అలీ మజీద్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ, కోకాపేట గ్రామానికి చెందిన జి.సాయియాదవ్ ఇటీవల అనారోగ్యంతో ఇబ్బంది పడ్డారు. అతని ఆర్థిక పరిస్థితిని స్థానిక కౌన్సిలర్ జి. శివారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లటంతో సీఎంఆర్ఎఫ్‌కు నివేదిక పంపారు. ఆయనకు మంజూరైన రూ.20వేల చెక్కును మంగళవారం అందజేశారు.

కాళీమాత ఆలయంలో శ్రావణ పూజలు

రాయదుర్గం: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని నానక్‌రాంగూడలోని కాళీమాత ఆలయంలో అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకారం చేశారు. నానక్‌రాంగూడలోని కాళీమాత ఆలయంలో శ్రావణమాస పూజల్లో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, శివాసింగ్, ప్రకాశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు

అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

● ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి

గచ్చిబౌలి: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని శేరిలింగంపల్లి ఆర్ఓ, వెస్ట్ జోనల్ కమిషనర్ బి.శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం వెస్ట్ జోనల్ కార్యాలయంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం–52లో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో వచ్చే ఎన్నికల నిర్వహణకు ప్రణాళికబద్ధమైన కార్యాచరణ అవసరమని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం–52లో 6.62 లక్షల మంది ఓటర్లు ,192 భవనాలు, 623 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఏఆర్‌ఓలు, ఈ ఆర్వో, నోడల్ అధికారులు నిర్వహించే విధులపై అందరు అవగాహన ఏర్పరుచుకోవాలని తెలిపారు. మాదాపూర్ అడిషనల్ డీసీపీ ఎన్.నర్సింహారెడ్డి, మియాపూర్ ఏసీపీ పి.నర్సింహారావు, సీఐలు జేమ్స్ బాబు, పాలవెల్లి, ఈఆర్ఓ రజనీకాంత్‌రెడ్డి, ఎస్ఈ శంకర్, చందానగర్ డీసీ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం

గోల్కొండ: జి.నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులతో పాటు కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల పూర్వ విద్యార్థిని హిమశ్రీదేశాయ్ (ఫిక్సెల్ డాటూం) వ్యవస్థాపకురాలు, స్రూమేక్స్ వ్యవస్థాపకురాలు సృజన పెనుగొండ, ఇంఫ్వావ్ 10ఎక్స్ సహ వ్యవస్థాపకురాలు రేణుక చెల్లాలు హాజరై ప్యానలిస్టులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు కొనసాగించిన జైత్రయాత్రలోని వయ ప్రయాసలు వివరించారు. ఈ సందర్భంగా ప్రీఇంక్యూబేషన్ ప్రొగ్రామ్ గ్రాడ్యుయేట్‌లకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఐడియా ఖాన్ విజేతలకు బహుమతులు అకాడమీక్ డీన్ డాక్టర్ కె.రామలింగారెడ్డి నగదు బహుమతులను అందజేశారు.

11,116 వడలతో ఆంజనేయస్వామికి అలంకారం

వెంకటేశ్వరకాలనీ: బంజారాహిల్స్ రోడ్ నెం. 14లోని నందినగర్‌లో కొలువుదీరిన శ్రీ అంజనేయస్వామికి శ్రావణ మాసం తొలి మంగళవారం సందర్భంగా 11 వేల నూటపదహారు వడలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. స్వామివారి దివ్య అలంకారాన్ని దర్శించి విశేష పూజలు నిర్వహించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం మన్యుసూక్త పారాయణాలు విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మోటుపల్లి శేష శేలాచార్యులు, కిరణ్ కుమారాచార్యులు, విక్రమ ఆచార్య వేడుకలను వైభవంగా నిర్వహించారు.

ఎన్నికల హామీ మేరకు అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

శంషాబాద్ రూరల్: నియోజకవర్గంలో అభివృద్ధితో సమానంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మండలంలోని నర్కూడ, చౌదరిగూడలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు ప్రతి పనిత్వ రగా పూర్తి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పర్చడానికి కృషి చేస్తున్నామని అందులో భాగంగా రూ.1.50 కోట్లతో కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం, పంచాయతీ భవనాలతో పాటు సీసీ రోడ్డు ప నులను ప్రారంభించామన్నారు. ఎంపీపీ జయమ్మ, జెడ్పీటీసీ నీరటి తన్వీరాజు, వైఎస్ ఎంపీపీ నీలం, ఎంపీటీసీ గౌతమి అశోక్, సర్పంచు సిద్దులు, సొసైటీ చైర్మన్లు బి.సతీష్, దానాకర్‌గౌడ్, పాల్గొన్నారు.

కులవృత్తుల అభివృద్ధికి పెద్దపీట..

రాజేంద్రనగర్: బీసీలలోని కుల వృత్తుల వారి ఆర్థికంగా వృద్ధి చెందాలని రూ. లక్ష సహాయం చేస్తున్నారని ఇది నిరంతర ప్రక్రియ అని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. కాటేదాన్‌లోని అమ్మగార్డెన్‌లో నియోజకవర్గం పరిధిలోని బీసీ కుల, చేతి వృత్తుల 300 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో చేనేత, కల్లు గీత కార్మికులకు పింఛన్లు, గొల్ల కురుమలకు గొర్రెలు, మత్స్యకారులకు చేప పిల్లలు ఉచితంగా పంపిణీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సమైఖ్య పాలనలో విధ్వంసం నేడు వికాసం అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఏదో రకంగా ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్న మనమంతా బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌ను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చనజయప్రకాష్, శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా, వైస్ చైర్మన్ గోపాల్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, నార్సింగి వైస్ చైర్మన్ వెంకటేష్, శంషాబాద్ ఎంపీటీసీ జయమ్మ, జెడ్పీటీసీ తన్వీరాజు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, జీహెచ్ఎంసీ సర్కిల్ ఉప కమిషనర్ రవి పాల్గొన్నారు.

శంషాబాద్‌లో..

శంషాబాద్: శంషాబాద్ పట్టణంలోని 66 మందికి బీసీబంధు కింద మంజూరైన పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల వారికి చేయూతనందించేందుకు సర్కారు కృషి చేస్తోందన్నారు. బీసీ బంధు ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహకారం ఎంతో మేలైందని మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్, నార్సింగి ఏఎంసీ చైర్మన్ డి. వెంకటేష్‌గౌడ్, కౌన్సిలర్లు వై.కుమార్, మేకల వెంకటేశ్, అజయ్, జహంగీర్‌ఖాన్, రేఖ, లక్ష్మీ, లావణ్య పాల్గొన్నారు.

థ్యాంక్యూ సీఎం సార్



రాబోయే అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల జాబితాను ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను ప్రకాష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.
–సాక్షి, సిటీబ్యూరో

నీటి ఎద్దడి రాకుండా ట్యాంక్ నిర్మాణాలు



ట్యాంక్ పనులను పరిశీలిస్తున్న మహేందర్‌గౌడ్

బండ్లగూడ: ప్రజల మంచినీటి కష్టాల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ వెల్లడించారు. కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్మించిన(సర్వీస్ రిజర్వాయర్) వాటర్ ట్యాంకులను మంగళవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకుల కారణంగా ప్రజలకు నీటి సరఫరా అందించడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజలకు నీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని వాటిని పరిష్కరించేందుకే సర్వీస్ రిజర్వాయర్‌ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి వారికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జీఎం రవీందర్‌రెడ్డి, మేనేజర్ నరేందర్, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్ తపాల్గొన్నారు.

కార్మికులను పర్మనెంట్ చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు

రాజేంద్రనగర్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. జీహెచ్ఎంసీలో రామ్‌కి, ఎల్ అండ్‌టీ, సంస్థ కంపెనీలకు కాంట్రాక్టు చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. ఇళ్లు లేని కార్మికులకు వారు చేసే విధి నిర్వహణ ప్రాంతంలో డబుల్ బెడ్రూమ్‌లు కేటాయించాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, సాయిలు, రాజు, సురేష్, శ్రీకాంత్, జగన్, విక్రమ్, జాషువా, వెంకటేష్, శేఖర్, చాణక్య పాల్గొన్నారు.

పారామెడిక్స్ పాత్ర కీలకం

రాయదుర్గం: సమాజంలో పారా మెడిక్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తారని బెంగళూరు సెయింట్ జాన్స్ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ తుప్పిల్ వెంకటేష్ పేర్కొన్నారు. మనూలో ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ ఇండియా (ఎఫ్‌క్యూఐ), స్కూల్ ఆఫ్ సైన్సెస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం 'అవేర్‌నెస్ ఆఫ్ క్వాలిటీ కంట్రోల్ ఇన్ మెడికల్ లాబొరేటరీస్' అనే అంశంపై బ్యాచులర్ ఆఫ్ ఒకేషనల్ మెడికల్ లేబరేటరీ విద్యార్థులకు ఒకరోజు ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారామెడిక్స్ అనే వారు టెక్నాలజిస్ట్స్, వైద్యుల మధ్య వారధిగా వ్యవహరిస్తారన్నారు.

సమస్యలు పరిష్కరించాలని హోంగార్డుల వినతి

రాయదుర్గం: తెలంగాణ ప్రభుత్వ సలహాదారు సోమేష్‌కుమార్‌కు సమస్యలపై వినతిపత్రాన్ని అందించినట్లు సైబరాబాద్ హోంగార్డుల అధ్యక్షుడు అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. దక్షిణ భారత ప్రతినిధి డాక్టర్ కొత్వాల్ దయానంద్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు హరిబాబు, మన్మధ రావు, తిరుపతి, కుమార్‌తో కలసి వినతిపత్రం అందించామన్నారు. తెలంగాణ రాష్ట్ర హోంగార్డులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్డ్ అయిన హోంగార్డులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని వినతిపత్రంలో కోరినట్లు పేర్కొన్నారు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.

బీజేపీ విజయానికి పాటుపడాలి



మాట్లాడుతున్న గోపాలయ్య

రాజేంద్రనగర్: ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే కె.గోపాలయ్య వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్‌షాప్‌లో భాగంగా మంగళవారం రాజేంద్రనగర్ అసెంబ్లీలోని ఐదు డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ పోన్నముని మల్లేష్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కె.గోపాలయ్య హాజరై మాట్లాడారు. ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పనిచేస్తే రాజేంద్రనగర్ అసెంబ్లీ గెలిచే అవకాశం ఉందన్నారు. ఐదు డివిజన్లలో అన్ని బూత్ కమిటీలను ఏర్పాటు, స్థానిక సమస్యలపై పోరాటం, స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలను ఎండగడుతూ పెద్ద ఉద్యమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్‌రాజ్‌యాదవ్, టి.అంజన్‌కుమార్‌గౌడ్, వై.శ్రీధర్, ఎస్.మల్లారెడ్డి, బుక్క వేణుగోపాల్, కొమురయ్య, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బైతి శ్రీధర్,పాశం శ్రీధర్, అత్తాపూర్ డివిన్ కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీశంకర్, రాచూరి రాజశేఖర్, బొక్క బాల్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.



బీసీబంధుతో ఎంతో మేలు

మణికొండ: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన బీసీబంధు పథకం వారికి ఎంతో మేలు చేకూరుస్తుందని నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 54 మందికి మంజూరైన బీసీబంధు పత్రాలను మంగళవారం మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. బీసీలలో అనేక మంది కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు ఉన్నారని వారు ప్రభుత్వం నుంచి వచ్చే రూ.లక్షతో తమ వృత్తి, వ్యాపారాలను పెంపొందించుకుని ఆర్థికంగా లబ్ది పొందుతారన్నారు. కౌన్సిలర్లు జి.శివారెడ్డి, జి.సునితగణేష్, పత్తి ప్రవీణ్‌కుమార్, పత్తి శ్రీకాంత్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి జయంతి



జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి 154వ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అకాడమీ డైరెక్టర్ సందీప్ శాండిల్య హాజరై రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందీప్ శాండిల్య మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి గొప్ప దార్శనికుడని, హైదరాబాద్ నగరానికి 14 సంవత్సరాలు కమిషనర్‌గా నిజాం కాలంలో పని చేసిన గొప్ప పోలీస్ అధికారిగా పేరు పొందారన్నారు. విద్యావ్యాప్తి, ముఖ్యంగా మహిళల విద్య కోసం ఎన్నో పాఠశాలలు, కళాశాలలను స్థాపించారన్నారు. తెల ంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ అకాడమీకి రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీగా ప్రభుత్వం పేరు పెట్టిందన్నారు. ఈ జయంతి వేడుకల్లో జాయింట్ డైరెక్టర్ నవీన్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జానకి షర్మిల, అనసూయ, నర్మద, రాఘవరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు గంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, రమణ, వెంకటరావు, శ్రీనివాస్‌రావు, శ్రీదేవి, డాక్టర్ రమాదేవి, రాజేశ్వరరావు, డిఎస్‌పిలు సతీష్‌కుమార్, కృష్ణ, జగదీష్, శ్రీనివాస్, సుధాకర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మహేష్, ఫణి, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, వివేకానంద పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మియాపూర్ : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో యువకుడు కిందపడి గాయాలపాలై మృతిచెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్‌లోని శాంతినగర్‌కి చెందిన బి.బాలాజీకి ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. కుమారుడు సంతోష్(24) స్థానికంగా ఆటోమొబైల్ షాపులో పనిచేస్తున్నాడు. ఈ నెల 20న ఆదివారం ఉదయం సంతోష్ స్నేహితుడిని కలిసేందుకని ఫ్యాషన్ ప్రో వాహనంపై వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా మియాపూర్ మదీనాగూడలోని బజాజ్ ఎలక్ట్రానిక్ ముందు యూ టర్న్ తీసుకుంటుండగా చందానగర్ నుంచి మియాపూర్ వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం సంతోష్‌ను ఢీకొట్టాడు. దీంతో ఇరువురు కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు దగ్గర్లో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం సంతోష్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సంతోష్ సోమవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంతోష్ మృతికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మృతుడు సంతోష్ తండ్రి బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

గోడ కూలి తాపీమేస్త్రీ మృతి

హఫీజ్‌పేట్ : ప్రమాదవశాత్తు ఓ తాపీ మేస్త్రీ మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రఘు తెలిపిన ప్రకారం.. కేపీహెచ్‌బి కాలనీలోని ఎల్ఐజీ 4ఫేజ్‌లో నివాసముండే చందోలు జై చంద్రారావు (46) తాపీ మేస్త్రీ. మంగళవారం చందానగర్ పాపిరెడ్డి కాలనీలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు గోడ కూలింది. తీవ్రంగా గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్త ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చంద్రారావు మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి కుమారుడు దేవి ప్రసాద్ ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కృషి



చెక్కులు అందజేస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో బీసీబంధు చెక్కులను మంగళవారం డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్‌లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. బీసీబంధు పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇచ్చిన హామీ ప్రకారం సహాయం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలంతా బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమాలే పార్టీని గెలిపిస్తాయన్నారు.

ట్రాఫిక్ అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలి

గోల్కొండ: ట్రాఫిక్ అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. గోషామహల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌గుప్తా మంగళవారం టోలిచౌకిలో ఎమ్మెల్యే కౌసర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఉండాలని అన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ప్రతిష్టమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. మరోవైపు అకారణంగా చిరువ్యాపారులను వేధించకూడదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలకు లోబడి పని చేసే వారికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.

ప్రకాష్‌గౌడ్‌కు అభినందనల వెల్లువ



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మహేందర్‌గౌడ్

మణికొండ: మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు మంగళవారం పెద్ద ఎత్తున ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో తమ నాయకున్ని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ డి.రేఖయాదగిరి, వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం. ప్రవీణ్‌యాదవ్, తలారి మల్లేష్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గౌడ కులస్తుల ఆధ్వర్యంలో..

అత్తాపూర్: బీఆర్ఎస్ టికెట్ ప్రకాష్‌గౌడ్‌కు కేటాయించిన నేపథ్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో హరిచరణ్‌గౌడ్, కాశీ విశ్వనాథ్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, దాస్‌గౌడ్, కృష్ణగౌడ్, సుదర్శన్‌గౌడ్, దర్శన్‌గౌడ్, రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చనజయప్రకాష్, మదూరి ప్రభాకర్‌రెడ్డి, అక్కిరాజు సుబ్బారావు, రాపోలు సత్తయ్య, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

బండ్లగూడ: రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకాష్‌గౌడ్‌ను ప్రకటించిన నేపథ్యంలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి సబితాఇంద్రారెడ్డికి..



రాజేంద్రనగర్: మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.సబితా ఇంద్రారెడ్డిని ప్రకటించడం సంతోషించదగ్గ విషయమని ఆ పార్టీ నాయకులు వెల్లడించారు. మంగళవారం నాయకులు కొలన్ సుభాష్‌రెడ్డి, రమేష్‌ముదిరాజ్, చిత్తారి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, నరేష్‌యాదవ్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న అలకాపూర్ టౌన్‌షిప్ నాయకులు

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పాల్మాకులలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ మల్లయ్య

శంషాబాద్ రూరల్: త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా మంగళవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్మాకుల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా పరిషత్ పాఠశాల భవనంలో పోలీస్ స్టేషన్ ఉండగా ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ మల్లయ్య, ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీధర్‌కుమార్, తహసీల్దార్ నాగమణి, ఆర్ఐలు సంజీవ, సునీత పాల్గొన్నారు.

పెద్దగోల్కొండలో సమావేశం..

శంషాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో పెద్ద గోల్కొండలో సామాజిక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమావళి, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీధర్‌కుమార్, ఎస్ఐ నర్సింహారావు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

గోల్కొండ: ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని బీజేపీ నాయకుడు దేవర వంశీ అన్నారు. మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఓటరు లిస్టులో పేరు నమోదుపై ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరూ ఓటు వినియోగించుకోవాలని అన్నారు. ఇంత వరకు ఓటరు లిస్టులో పేరు లేని వారు వారి వివరాలను తమకు అందజేస్తే తాము వారి పేర్లను ఓటరు లిస్టులో నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అశ్విన్, ప్రభుపూజారి తదితరులున్నారు.